


TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE




ప్రచురణ : తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : జి రాజేష్ | సంపుటి : 03 | సంచిక : 181 | పేజిలు : 06 | ఆదివారం 27 - 09 - 2026 | వెల : 4/-

# ఖైరతాబాద్ లో పోటీ చేస్తాం
# నా ఫాంహౌస్ కబ్జా భూమి కాదు

- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తమ అభ్యర్థిని దింపుతామన్న కవిత
- రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు గాడితప్పుతున్నాయని విమర్శ
- తన ఆస్తులకు సంబంధించిన ప్రతి వివరం అఫిడవిట్లో క్లియర్ గా ఉందని వెల్లడి



**హైదరాబాద్ :** ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో తాము నిలవబోతున్నట్లు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున అధికారికంగా అభ్యర్థిని బరిలోకి దించనున్నట్లు ఆమె ప్రకటించారు. ఇదే సమయంలో ఫిరాయింపు రాజకీయాలపై మండిపడిన ఆమె... ఒక పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి, వేరే పార్టీలోకి వెళ్లి ఎంపీగా పోటీ చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని దానం నాగేందర్ తీరును పరోక్షంగా తప్పుబట్టారు. ఇక కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణపై స్పందిస్తూ... కేవలం క్లరికల్ తప్పుల పేరుతో ఓట్లు తొలగిస్తున్నారనే విమర్శలున్నాయని, బీజేపీని ప్రసన్నం చేసుకునేలా ఈ కుట్ర జరుగుతోందన్న చర్చ ప్రజల్లో నడుస్తోందని ఆమె ఆరోపించారు. అదిలాబాద్ రిమ్స్‌లో వరుసగా చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు గాడితప్పుతున్నాయని, ప్రభుత్వం వాటిని తక్షణమే చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. నిమ్స్, నీలోఫర్ వంటి పెద్ద అసుపత్రులలో - మిగతా 2 లో

## కాళేశ్వరం ప్రాజెక్టు
# పునరుద్ధరణ పనులు



- ప్రభుత్వం కీలక ప్రకటన
- కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు రంగం సిద్ధం
- నవంబర్ రెండో వారం నుంచి పనులు ప్రారంభం
- 2027 వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని లక్ష్యం
- అక్టోబర్ 5న సీడబ్ల్యూసీకి డిజైన్లు సమర్పించనున్న అధికారులు
- భద్రత, నాణ్యతలో రాజీ లేదన్న మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు నవంబర్ రెండో వారంలో ప్రారంభం కానున్నాయి. - మిగతా 2 లో



## రేవంత్‌రెడ్డి
# 'నిజాయతీ గల మోసగాడు'

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రైతుబంధుపై ప్రభుత్వాన్ని తప్పుబట్టిన కేటీఆర్
- హామీలు అమలు కాలేదని ఆరోపణ
- కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి
- 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా
- సెప్టెంబర్ 28 నుంచి పట్టభద్రుల ఓటరు నమోదుకు పిలుపు

**హైదరాబాద్ :** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు - మిగతా 2 లో



## పండగల సీజన్‌లో
# బంగారం కొనొద్దు

- ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?
- బంగారం కొనుగోళ్లు తగ్గించాలని భారతీయులకు ప్రధాని మోదీ మరోసారి పిలుపు
- విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసేందుకే ఈ విజ్ఞప్తి
- పండగల సీజన్‌లో ఈ పిలుపునకు స్పందనపై ఉత్కంఠ
- వినాయక చవితికి 15 శాతం మేర తగ్గిన బంగారం అమ్మకాలు

2 లో..

## 20 శాతం మంది
# టీనేజర్లకు డ్రగ్స్ ముప్పు



- సీజేఐ సూర్యకాంత్ ఆందోళన
- టీనేజర్లలో డ్రగ్స్ ముప్పుపై సీజేఐ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- సమగ్ర పునరావాసం అవసరమని వెల్లడి
- పిల్లలు డ్రగ్స్ బారిన పడటానికి గల కారణాలను గుర్తించాలని సూచన

**ఢిల్లీ :** దేశంలో ఉన్న టీనేజర్స్‌లో 20 శాతానికి పైగా మంది మాదకద్రవ్యాల బారిన పడే ముప్పును ఎదుర్కొంటున్నారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పట్నాలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. డ్రగ్స్ ఉచ్చులో చిక్కుకున్న పిల్లలను కేవలం రికార్డుల్లో గణాంకల్లా చూడకూడదన్నారు. వారిని ఆ మార్గంలోకి నెట్టిన విభిన్న పరిస్థితులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. వారికి తమ బాల్యాన్ని తిరిగిచ్చే పునరావాస చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆగస్టులో ప్రముఖ జర్నల్ 'లాన్సెట్ రీజినల్ హెల్త్- సౌత్ఈస్ట్ ఆసియా' ప్రచురించిన ఒక అధ్యయనాన్ని సీజేఐ ప్రస్తావించారు. దేశంలోని ప్రతి ఐదుగురు టీనేజర్లలో ఒకరి కంటే ఎక్కువ మంది మాదకద్రవ్యాల బారిన పడే ప్రమాదం ఉందని ఆ అధ్యయనం అంచనా వేసిందనట్లు చెప్పారు. ఈ సమస్య టీనేజర్ల వర్గానికి మాత్రమే పరిమితమైనది కాదన్నారు. యువత అవసరాలను గుర్తించి - మిగతా 2 లో

## బాలాపూర్ రికార్డు బద్దలు దిల్‌సుఖ్‌నగర్ గణేశుడి లడ్డూకు రూ.51 లక్షలు!



2 లో..

- దక్కించుకున్న స్థానిక భక్తుడు రాజేష్
- ఇక్కడే మరో లడ్డూకు రూ.25 లక్షలు
- వేలం నిధులను సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తామన్న నిర్వాహకులు

# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి.. 11 మంది మృతి

- పాకిస్థాన్‌లో పోలీసు చెక్‌పోస్ట్‌పై ఆత్మాహుతి దాడి
- ఈ ఘటనలో 11 మంది మృతి, 30 మందికి గాయాలు
- పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వెల్లడి
- దాడికి బాధ్యత ప్రకటించుకున్న తెహ్రీక్-ఇ-తాలిబన్



**ఢిల్లీ :** పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి మారణహోమం సృష్టించారు. వాయవ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో శనివారం చోటుచేసుకున్న ఆత్మాహుతి దాడిలో కనీసం 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత - మిగతా 2 లో



# లెక్కలేనంత మంది వైసీపీ నేతలపై కేసులు పెట్టారు

- మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు
- నిరసనల్లో పాల్గొన్న వైసీపీ నేతలపై కేసులు ఎత్తివేయాలన్న అంబటి
- పోలీసులు మితిమీరిన చర్యలకు పాల్పడ్డారని ఆరోపణ
- కోర్టులు అక్షింతలు వేసినా పోలీసుల తీరు మారడం లేదని విమర్శ

**అమరావతి :** డీఎస్సీ అక్రమాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన వైసీపీ నేతలు, కార్యకర్తలపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు - మిగతా 2 లో

## విజయవాడలో
# 'పేదలకు పట్టాభిషేకం'




- ఈ నెల 30న చంద్రబాబు చేతుల మీదుగా పట్టాలు
- 24,057 కుటుంబాలకు సంపూర్ణ యాజమాన్య హక్కులు
- రూ.9800 కోట్ల విలువైన భూములపై పేదలకు అధికారం
- దశాబ్దాల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కూటమి ప్రభుత్వం
- 8 నియోజకవర్గాల్లోని లబ్ధిదారులకు ప్రయోజనం

**అమరావతి :** పేదలకు పూర్తిస్థాయి యాజమాన్య హక్కులు కల్పించే బృహత్తర కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా నగరవాసులను వేధిస్తున్న ఇళ్ల పట్టాల - మిగతా 2 లో

## పిక్సెల్స్ అయినా, పైపులైనా..
# లక్ష్యం ఒక్కటే

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 'ది ప్రింట్' కథనంపై సీఎం చంద్రబాబు స్పందన
- ది ప్రింట్ వ్యవస్థాపకుడు శేఖర్ గుప్తా పోస్టుపై స్పందించిన చంద్రబాబు
- పిక్సెల్స్ నుంచి పైపుల వైపు తన పాలన పయనం సాగిందన్న సీఎం
- అభివృద్ధి ఫలాలు సామాన్యుడికి చేరాలన్నదే తన నమ్మకమని వెల్లడి
- సమస్యల పరిష్కారం, జీవనోపాధి కల్పనే ప్రధాన ఉద్దేశమని స్పష్టీకరణ
- చివరి ఆయకట్టు రైతులకు నీరందించడమే లక్ష్యం



**అమరావతి :** ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ది ప్రింట్' వ్యవస్థాపకుడు శేఖర్ గుప్తా పెట్టిన ఓ సోషల్ మీడియా పోస్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. తన పాలనా విధానం, ప్రాధాన్యతలపై జరుగుతున్న విశ్లేషణపై ఆయన తన అభిప్రాయాలను స్పష్టంగా పంచుకున్నారు. 'పిక్సెల్స్ నుంచి పైపుల వైపు' సాగుతున్న తన ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరిస్తూ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే తన స్థిరమైన నమ్మకమని పునరుద్ఘాటించారు. 'ది ప్రింట్' మీడియాలో వచ్చిన ఒక కథనాన్ని శేఖర్ గుప్తా ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు తన 'సీఈఓ-సీఎం' ఇమేజ్‌ను మార్చుకుని, గ్రామీణ ప్రాంతాల్లో టీడీపీకి ఆదరణ పెంచుకునేందుకు 'పిక్సెల్స్' (టెక్నాలజీ) నుంచి 'పైపుల' (సాగునీటి) వైపు ఎలా పయనిస్తున్నారనే విశ్లేషణ ఆ కథనంలో ఉంది. ఈ పోస్టుపై స్పందించిన చంద్రబాబు, తన రాజకీయ ప్రస్థానం వెనుక ఉన్న మూల సిద్ధాంతాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు స్పందిస్తూ, "నా ప్రజా జీవితం ఒకే ఒక్క నమ్మకం చుట్టూ ముడిపడి ఉంది. అభివృద్ధి ఫలాలు కచ్చితంగా ప్రజల దైనందిన జీవితాలను మెరుగుపరచాలి. 1990లలో మారుతున్న ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా టెక్నాలజీ - మిగతా 2 లో